నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

సంగారెడ్డి

ఆదివారం 8 అక్టోబర్ 2023
SUNDAY, OCTOBER 8, 2023

SANGAREDDY

- అర్హులందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇస్తాం
- ఇండ్ల నిర్మాణానికి గృహలక్ష్మి సాయం అందిస్తాం
- నియోజకవర్గంలో విద్యా,వైద్యం, రోడ్లు అభివృద్ధి
- పోడు పట్టాలిచ్చాం..
  గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించాం
- ఈ ప్రాంతానికి కాళేశ్వరం నీళ్లు తెస్తున్నాం..
- కాంగ్రెస్, బీజేపీ మాటలు నమ్మితే ఆగమైతం..
- ముస్లిం మైనార్టీల కోసం గురుకులాలు ఏర్పాటు చేశాం..
- కాంగ్రెస్ సెక్యులర్ పేరుతో ముస్లిం ఓట్లు దండుకుని అభివృద్ధిని మరిచింది..
- జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు లోకల్.. ఆదరించాలి
- ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు
- అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, భూమిపూజ చేసిన మంత్రి

మధ్యపేజీల్లో..



జహీరాబాద్ అభ్యర్థి మాణిక్‌రావును ఆశీర్వదించాలని కోరుతున్న మంత్రి హరీశ్‌రావు

# అభివృద్ధి చేశాం.. ఆశీర్వదించండి

జహీరాబాద్ ఎట్లుండె.. ఎట్ల అభివృద్ధి చేసినం

కోట్లాది రూపాయలతో ప్రగతి పనులు



జహీరాబాద్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి హరీశ్‌రావు



మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు, సభకు హాజరైన భారీ జనం

**అభివృద్ధి చేశాం.. మరోసారి** ఆశీర్వదించాలని ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీర్ హరీశ్ రావు అన్నారు. శనివారం జహీరాబాద్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రారంభించి ఆయన మాట్లాడారు. జహీరాబాద్‌లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. అర్హులందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇస్తున్నామని, జాగ ఉన్న వారికి గృహలక్ష్మి కింద ప్రభుత్వ ఆర్థిక సాయం అందజేస్తున్నామన్నారు. కాంగ్రెస్ హయాంలో జహీరాబాద్ ఎట్లుండె...ఇప్పుడు ఎట్లుందో ఒక్కసారి ఆలోచించాలని ప్రజలను కోరారు. నియోజకవర్గంలో విద్య, వైద్యం, రోడ్లకు ఎంతో ప్రాధాన్యమించ్చామని చెప్పారు. ఈ ప్రాంతానికి త్వరలో కాళేశ్వరం నీళ్లు తీసుకొస్తామన్నారు. గిరిజనులకు పోడు పట్టాలివ్వడంతో పాటు గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించామన్నారు. కాంగ్రెస్,బీజేపీ మాటలు నమ్మి ఆగం కావొద్దన్నారు. కాంగ్రెస్ సెక్యులర్ పేరుతో ముస్లిం ఓట్లు దండుకుని అభివృద్ధిని విస్మరించిందన్నారు. మన రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పాలనను పక్కనున్న కర్ణాటకలో కాంగ్రెస్ ఎందుకు అమలు చేయడం లేదన్నారు. స్థానిక నాయకుడైన ఎమ్మెల్యే మాణిక్‌రావును మరోసారి ఆశీర్వదించి, మరింత అభివృద్ధి చేసుకోవాలని ప్రజలను కోరారు.

- జహీరాబాద్, అక్టోబర్ 7



సంగారెడ్డిలో కుల సంఘాల భవనాలకు పట్టా పత్రాలను అందజేస్తున్న మంత్రి హరీశ్‌రావు

## అన్ని వర్గాల అభ్యున్నతే సీఎం కేసీఆర్ లక్ష్యం

- జిల్లా కేంద్రంలో ఆత్మగౌరవ భవనాలకు శ్రీకారం
- సంగారెడ్డి అభివృద్ధికి చింతా ప్రభాకర్ సేవల అమోఘం
- రానున్న రోజుల్లో మరింత అభివృద్ధికి ప్రభుత్వం కృషి
- చింతా ప్రభాకర్‌ను ప్రజలు ఆశీర్వదించాలి
- కులసంఘాల భవనాలకు రూ.25 లక్షల చొప్పన అందజేత
- ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు

8

## మహిళల భద్రతకు భరోసా

- రాష్ట్రంలో మహిళల భద్రతకు ప్రాధాన్యం
- ప్రతి జిల్లాలో భరోసా కేంద్రం, షీటీమ్స్
- భరోసా కేంద్రాల ఏర్పాటును అభినందించిన సుప్రీంకోర్టు

8

**మహిళల భద్రతకు** పెద్దపీట వేస్తూ భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని డీజీపీ అంజనీకుమార్ అన్నారు. శనివారం సంగారెడ్డిలోని పట్టణ పోలీసు కార్యాలయంలో చైల్డ్ ఫ్రెండ్లీ కార్నర్‌ను ప్రారంభించారు. అనంతరం అరబిందో ఫార్మా ఫౌండేషన్ సాయంతో రూ.2.45 కోట్లతో నిర్మించిన భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ ..దేశంలోనే మొదటి సారిగా మహిళల భద్రతకు భరోసాకేంద్రాలను తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. భవిష్యత్‌లో ప్రతి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. పిల్లలు, మహిళల శ్రేయస్సుకు ఉపయోగపడే విధంగా భరోసా కేంద్రాలు పని చేస్తాయని చెప్పారు.

- సంగారెడ్డి, అక్టోబరు 7

- అరబిందో ఫార్మా ఫౌండేషన్ సాకారంతో రూ.2.45కోట్లతో భరోసా భవన నిర్మాణం
- పిల్లలు, మహిళల శ్రేయస్సు కోసమే కేంద్రాలు
- సంగారెడ్డిలో డీజీపీ అంజనీకుమార్



సంగారెడ్డిలో భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీజీపీ అంజనీకుమార్, ఎస్పీ రమణకుమార్, కలెక్టర్ శరత్, చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్